# ఉషస్సులు దాగిన ఉత్తరం

ఓ చిన్నలేఖే!

కాని, ఒక చిరునామా నుంచి ఇంకో చిరునామాకు చేరిన కాగితం ముక్క మాత్రం కాదది. గుండెకు గుండె నుంచి పలకరింపు. రెండు గుండెల సంభాషణ...

"ఎవర్రాశారో తెలుసా?"

..............

"ఎవరికి రాశారో చూశావా?"

..............

"ఎప్పుడు రాశారో అడగవేం?"

..............

"....పోనీ, ఎక్కడికి రాశారో అర్థమైందా?!"

..............?

"ఏం కుర్రాళ్ళయ్యా...!"

"సార్, అదీ..."

"అదే...అదికాస్త వినిపో!" అన్నారు లింగరాజుగారు చిరునవ్వుతోను, చిరుకోపంతోనూను.

ఇంక బాగుండదు. పెద్దాయన్ని తృప్తిపరచడానికైనా నాలుగు ముక్కలు చదివినట్టు కనిపించాలి మరి! అప్పుడే బ్యాగులో పెట్టిన ఆ ఉత్తరాన్ని పైకి తీశాను.

"శ్రీవారి దివ్య సముఖమునకు,

మీ అర్ధాంగి వెంకటరమణ వ్రాయు లేఖార్థములు..."

మొదటి వాక్యం కనిపించింది, కాస్త మసగ్గా- లింగరాజుగారు చెప్పడం మొదలు పెట్టారు. విరామం కోసం ఆగినపుడో, కట్టలు తెగిన జ్ఞాపకాలను అదుపు చేయడానికి యత్నిస్తున్నపుడో, ఇంకొన్ని స్మృతులను తట్టి లేపుతున్నపుడో ఉత్తరం ఒక్కొక్క వాక్యం చదువుకుంటూపోయాను, అప్పుడే.

నిజానికి ఇలాంటి సబ్జెక్టుల జోలికి వెళ్ళడం నా ఉద్దేశమే కాదు. కంప్యూటర్ కోచింగులు, సివిల్ సర్వీసులతో కెరీర్ ప్రపంచపుటంచులు చూస్తున్నవాడిని. అవీ బోరు కొట్టేస్తే రికామీగా తిరుగుతూ ఎప్పుడో అప్పుడు రిసెర్చ్ పేరిట ఓ మూడొందల పేజీలు సమర్పిస్తేపోలా అనుకుంటున్న వాణ్ణీను. అలాంటిది మా రిసెర్చ్ డైరెక్టర్ నాకిచ్చిన పరిశోధనాంశం- ఉద్యమాలలో ఉత్తరాలు. ఉద్యమాలకి ఉత్తరాలు చేసిన సేవ థీసిస్సుల కొద్దీ ఉందట. ఎవరో చెబితే కాళ్ళీడ్చుకుంటూ వెళ్ళాను రాజమండ్రి. ఆయనే లింగరాజు. స్వాతంత్ర్య సమరయోధుడు, తామ్రపత్ర గ్రహీత, పత్రికా రచయిత వగైరా వగైరా. నేనొచ్చిన పని చెప్పేసరికి బోసినోటితో నిండుగా నవ్వి ఇంట్లోకి ఆహ్వానించారాయన.

ఆ గది నిండా గ్రంథాలే. పాత పుస్తకాల దుకాణంలో నిలబడినట్టుంది. గోదారి ప్రవాహంలా మాట్లాడేస్తున్నాడాయన. అంతా నా టాపిక్ గురించే. బోలెడు సోర్సు. అరగంట తరువాత ఒక్కసారిగా మౌనం దాల్చారు. అప్పుడే ముసలితనం గుర్తుకొచ్చినట్టు నెమ్మదిగా వెళ్ళి ఎంతో గుర్తుగా ఒక ర్యాక్‌లో మూలగా ఉన్న పుస్తకం లాగి పేజీల మధ్యలో దాచిన ఆ ఉత్తరాన్ని తీశారు. ఎంతో అపురూపంగా నా చేతిలో పెట్టారు. అదో పోస్టు కార్డు. ఎంత పాతదో! మార్పేం లేదు. చిన్నప్పుడు సోషల్ స్టడీస్ పుస్తకాలలో చూసిన వైస్రాయ్‌ల బొమ్మలాగే ఉంది, వెనక బొమ్మ. దాని మీద అలుక్కుపోయిన గుండ్రటి పోస్టల్ ముద్ర. ఊటకలంతో రాశారు. పంక్తులు కాస్త వంకరగాఉన్నా పొందికగా ఉన్నాయి. ప్రతి వాక్యం ముద్దబంతి దండలా నిండుగా దట్టంగా ఉంది అక్షరాలతో. తడిసి ఆరినట్టు మెత్తటి పెళుసుతనం. సిరా నీలపు అక్షరాలు, నీలాకాశం రంగులోకి వెలిసిపోయాయి.


## గోపరాజు నారాయణరావు

ఓసారి అటుఇటుతిప్పిచూసి భద్రంగా బ్యాగులో పెట్టి లేచాను, సెలవు తీసుకోడానికి అన్నట్టు. నేనామాట అనే లోపునే విసురుగా గాల్లోకి చేయూపారాయన- 'కూర్చోవోయ్' అన్నట్టు. చటుక్కున చతికిలబడ్డాను, బుద్ధిగా. అదుగో అప్పుడు వేసినవే ఆ ప్రశ్నలు.

ఎప్పుడో వచ్చింది, ఎవరికో వచ్చింది. ఆ పొద్దే కంఠస్థం చేసిన పాఠంలా ఉత్తరాన్ని అప్పగించారాయన, అంతా చెప్పి-

** ** **

కథ



జైలుకు ఉత్తరంవస్తే సంబరంలా ఉంటుంది.

సాయంకాలమైంది. ఉత్తరాలు పంచిపెట్టి వెళ్ళాడు ఆర్డర్లీ- సెన్సార్ చేసిన ఉత్తరాలు...

పై అంతస్తులో 'బి'క్లాసు ఖైదీల సెల్స్ వైపు చూశారు చిదంబర శాస్త్రిగారు. అదే దృశ్యం-

ఒకే వరసలో ఉన్నాయి 'బి' క్లాసు ఖైదీలను ఉంచే పద్నాలుగు సెల్స్. వాటి ముందు ఆ చివరి నుంచి ఈ చివరికి సన్నటి వరండా. ప్రతి పది పన్నెండు అడుగులకి పెద్దస్తంభం- బాహువులతో చుట్టిపట్టుకోలేనంత పెద్దవి. వీటిని కలుపుతూ వరండా అంచున మనిషెత్తు ఇనప శూలాల మొరటు రెయిలింగ్. దాదాపు మధ్యలో ఉన్న సెల్ ముందు స్తంభానికి జారపడి, కుడి చేతిలోని కార్డు ముక్కని సాయం సంధ్య వెలుగులో చదువుతున్నారు, అన్నపూర్ణయ్య గారు.

ఆర్డర్లీ వచ్చి వెళ్ళిన ఏ సాయంకాలమైనా ఆ దృశ్యం మామూలే.

లేఖ అందితే ఒక కొత్త తెమ్మెర వీచి వెళ్ళినట్టే ఉంటుంది. అంతమంది రాజకీయ ఖైదీలలో ఎవరికొచ్చినా అంతేఅక్కడ. కుటుంబం, బంధువులు, సాటి ఖైదీల కుటుంబ క్షేమసమాచారాలు, పాడిపంటలు, పెళ్ళీపేరంటాలు, చావు పుట్టుకలు అన్నీ ఆ జాబే మోసుకురావాలి. రాజకీయాలు, ఉద్యమం గురించి రాసిన ఉత్తరాలు ఖైదీల దాకా రావు. ఆర్డర్లీ దగ్గరే ఖైదీ అయిపోతాయి. నాలుగయిదు రోజులకి ఒకసారి తెచ్చి పడేస్తారు ఉత్తరాలు. పగలంతా నడ్డి విరిగేటట్టు గానుగలు తిప్పో, నీళ్ళు తోడో, తోట పని చూసో సాయంత్రం ఖైదీలు సేద తీరేవేళ తెచ్చిస్తాడు. అక్కడున్న పదిపన్నెండుమంది తెలుగువాళ్ళలో ఇద్దరో ముగ్గురో అందుకునే వారు. మిగిలిన అందరికీ ఆశాభంగమే. ఎక్కడి మద్రాసు రాష్ట్రం! ఎక్కడి మధ్యప్రదేశం? ఆ హిందీ దేశంలోని దమో జైలులోనే ఇదంతా. పలకరించడానికి, చూడడానికి వచ్చే చుట్టాలు, పక్కాలు దాదాపు ఉండరు. ఉత్తరాలే ఊరట. అందుకే ఉత్తరం కోసం ప్రతి ఖైదీలోను ఒక నిరంతర నిరీక్షణ.

ఆ జైల్లో అన్నపూర్ణయ్యగారికి మాత్రం ఇది మినహాయింపేమోననిపిస్తుంది. అదేమదృష్టమో, ఆర్డర్లీ వచ్చిన ప్రతిసారి ఆయన చేతిలో ఉత్తరం కనిపిస్తుంది.

"ఈసారయినా ఈయనకి పెరోలు ఇస్తారంటారా!?"

అన్నపూర్ణయ్యగారిని చూస్తూ వేదనగా అన్నారు చిదంబరశాస్త్రిగారు.

జైలు ఆవరణలో ఉన్న మర్రిచెట్ల కింద చప్టాల మీదికి చేరుతున్నారు రాజకీయ ఖైదీలు. ఆ కొద్దిసేపే వారికి ఆటవిడుపు.

తన పక్కన కూర్చున్న ధర్మారెడ్డిగారితోనే మళ్ళీ అన్నారు, చిదంబరశాస్త్రి.

'మంచంపట్టిన భార్యని పలకరించి రావడానికి కూడా కనికరించని ఇదెక్కడి రాక్షస ప్రభుత్వమో!'

నాలుగు దిక్కులా నాలుగు చెట్లు. విశాలమై

న ఆ ఆవరణ మొత్తం కమ్మేశాయి. చెట్ల వెనకాలే గుర్రపునాడా ఆకారంలో రెండంతస్తుల జైలు. చుట్టూ ముప్పయ్ నలభై అడుగుల ఎత్తు రాతిగోడ.

"రాజమండ్రి నుంచి లింగరాజుగారు వచ్చాక గాని తెలియలేదు. మహాఇల్లాలు. ఎలా ఉందో? నిన్ననేగా దరఖాస్తు చేశారు. పెరోలు ఇవ్వకపోతే సత్యాగ్రహం చేయాల్సిందే!"దృఢంగా అన్నారాయన.

ఇద్దరూ క్విట్టిండియా ఉద్యమంలో అరెస్టయ్యారు, శాస్త్రిగారు బెజవాడలోను, ధర్మారెడ్డి రాయలసీమలోనూను. శాస్త్రిగారొచ్చి పదకొండు మాసాలయింది. ధర్మారెడ్డిగారు కడలూరు జైలులో కొన్నాళ్ళు ఉండి, ఆరు మాసాల క్రితమే వచ్చారు. ధర్మారెడ్డిగారికి పదిరోజులు, శాస్త్రి గారికి మూడు వారాలు శిక్ష మిగిలి ఉంది.

"ఈ స్థితిలో ఆయన్ను వదిలి వెళుతున్నాను. అదే నా బాధంతా!" నిస్సహాయంగా అన్నారు రెడ్డిగారు.

"మీ తర్వాత నేను. ఇంకో నెలకి లింగరాజు గారి వంతు..." అన్నారు శాస్త్రిగారు.

అలా, ఖైదీలు వస్తున్నారు, శిక్ష అనుభవించి వెళ్ళిపోతున్నారు. ఆ జైలు వదిలి వెళ్ళిపోతున్న ఎందరో ఖైదీలకు అన్నపూర్ణయ్యగారు వీడ్కోలు ఇచ్చారు. కాని, ఆయనకు విముక్తి ఎప్పుడో ఎవరికీ తెలియదు. ఆయనో డిటెన్యూ. తన ఫార్వార్డ్ బ్లాక్‌పార్టీకి ఆంధ్రాశాఖ అధ్యక్షుడిగా స్వయంగా నేతాజీ బోస్ నియమించిన వ్యక్తి. జెపికి అప్తుడు. ఎప్పుడు కోర్టులో హాజరుపరుస్తారో, ఎంత శిక్ష పడుతుందో తెలియదు. అదంతా దయాదాక్షిణ్యాలులేని ప్రభుత్వం దయ. అంతే. కాని, తన జైలు జీవితపు మనఃక్లేశాన్ని ఆయన ఎప్పుడూ బయటపెట్టలేదు. పైగా అదేం చిత్రమో, మిగిలిన ఖైదీలంతా బరువు తగ్గితే అన్నపూర్ణయ్యగారు పెంచుకునేవారు. అందుకే ఎవరైనా తన జైలు జీవితాన్ని చూసి కంటతడి పెడితే ఈయన హాయిగా నవ్వేస్తూ, "ఇక్కడిలా మగ్గిపోతున్నానని మీ బాధ, బయటకొస్తే తగ్గిపోతానని నా బాధ" అంటారు.

అంతాకలసి ఇప్పటిదాకా అన్నపూర్ణయ్యగారి జైలు జీవితం- పన్నెండు సంవత్సరాలు. ఆయన వయసు నలభైరెండు.

మూడొంతుల జీవితం జైలుగోడల మధ్యనే...

ఒక్కగానొక్క కూతురు- రాజేశ్వరి.

మేనమామకే ఇచ్చి చేశారు.

ఆఖరికి ఆ పిల్లనైనా కాళ్ళు కడిగి కన్యాదానం చేసే యోగం లేకపోయింది- పెరోల్ దొరక్క.

రాజేశ్వరి...

గౌతమీ సత్యాగ్రహాశ్రమంలో పుట్టింది.

రాజమండ్రికి దగ్గరగా, గోదావరి తీరంలోని సీతానగరం, అక్కడే, ఆ ప్రశాంతమైన పల్లెలో పద్నాలుగు ఎకరాలలో తెలుగుదేశపు శబర్మతి ఆశ్రమం.

స్వేచ్ఛ కోసం ఉద్యమించడం, ఉద్యమం కోసం జీవించడం నేర్పింది.

అన్నపూర్ణయ్యలోని జర్నలిస్టుకు జన్మనిచ్చినది కూడా ఈ ఆశ్రమమే.

'నీదేశం మట్టికొట్టుకుపోతే నీవుండి ప్రయోజనం ఏమిటి? నీ దేశం బతికి బట్టకడితే నీవు మరణిస్తే మాత్రం నష్టంఏమిటి?' అంటూ సదా



నిప్పులు చెరుగుతూ ఉండే 'కాంగ్రెస్' వారపత్రిక వెలువడేది ఈ ప్రశాంత థామం నుంచి అంటే ఆశ్చర్యం కలుగుతుంది. అలాంటి పత్రికకి ఎడిటర్ అన్నపూర్ణయ్య. కలం పట్టడమే రాజద్రోహ నేరమైన కాలం. అసలు ఐదుగురు సభ్యుల 'కాంగ్రెస్' సంపాదక మండలిలో ఒకరు ఎప్పుడూ జైలులోనే ఉండేవారు. 'కాంగ్రెస్'లో పాఠకులు చూసేది అక్షరాల వరసలని కాదు, అగ్నిశిఖల ఊరేగింపులనే. తిలక్, గాంధీ, బోస్, నెహ్రూ, పటేల్, లేదా పట్టాభి, ప్రకాశం మనుషులను కదిలించారు. మనసులను అప్పటికే

స్తంభానికి జారపడి కార్డు ముక్క చదువుతూ అన్నపూర్ణయ్య గారు.
"ధర్మారెడ్డిగారూ! వారే, మద్దూరి అన్నపూర్ణయ్యగారు. రండి పరిచయం చేస్తాను"
అంతదూరం నుంచే చేతులు జోడించి వస్తున్న ఆ ఇద్దరినీ చిరునవ్వుతో ఆహ్వానించారు అన్నపూర్ణయ్యగారు.
"ఉత్తరం వచ్చినట్టుంది." మర్యాదపూర్వకంగా అన్నారు శాస్త్రిగారు.

పత్రికలు కదిలించాయి-దేశాభిమాని, స్వరాజ్య, కేసరి, కృష్ణాపత్రిక, ఆంధ్రపత్రిక, యంగ్ ఇండియా, కాంగ్రెస్...

ఒక దేశం, ఒక ఉద్యమం పత్రికలకి, పత్రికా రచయితలకి ఇస్తున్న గౌరవం వెనుక నేపథ్యాన్ని ఆ రోజున అన్నపూర్ణయ్య నోటినుంచి విన్నవారెవరూ ఏనాటికీ మరచిపోలేరేమో!

కడలూరు నుంచి ఆరోజే వచ్చారు ధర్మారెడ్డి గారు. సాయంత్రం తెలుగు వారందరినీ పరిచయంచేసుకున్నారు. రాయలసీమ అనేసరికి చర్చ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి మీదకు మళ్ళింది. ఆపై బెజవాడ నుంచి ఆయన నడిపిన 'స్వరాజ్య' పత్రిక వైపు సాగి, అంతిమంగా పత్రికా స్వేచ్ఛ దగ్గర ఆగింది. మామూలుగా వ్యాహ్యాళికి వచ్చిన అన్నపూర్ణయ్యగారూ కలిశారు, అనుకోకుండా.

అంతకు ముందే ఉత్తరాలు ఇచ్చి వెళ్ళాడు ఆర్డర్లీ.

అలవాటుగా పై అంతస్తుకేసి చూశారు చిదంబర శాస్త్రి., అదే దృశ్యం.

స్తంభానికి జారపడి కార్డు ముక్క చదువుతూ అన్నపూర్ణయ్య గారు.

"ధర్మారెడ్డిగారూ! వారే, మద్దూరి అన్నపూర్ణయ్యగారు. రండి పరిచయం చేస్తాను"

అంతదూరం నుంచే చేతులు జోడించి వస్తున్న ఆ ఇద్దరినీ చిరునవ్వుతో ఆహ్వానించారు అన్నపూర్ణయ్యగారు.

"ఉత్తరం వచ్చినట్టుంది." మర్యాదపూర్వకంగా అన్నారు శాస్త్రి గారు.

"క్రమం తప్పకుండా రాస్తూ ఉంటారట, మీ ఇల్లాలు," ప్రశంసాపూర్వకంగా మళ్ళీ తనే అన్నారు.

"ఆ...ఆ." అన్నారు అన్నపూర్ణయ్యగారు.

"అంతా క్షేమమేనా!"

"ఆ, అంతా క్షేమం." అంటూనే కొత్తవ్యక్తిని చూసి అడిగారు అన్నపూర్ణయ్యగారు.

"వీరు...?"

"ధర్మారెడ్డిగారు. రాయలసీమ. ఇవాళే వచ్చారు. మిమ్మల్ని ఒక్కసారి చూసిపోదామని..." అన్నారు శాస్త్రిగారు పరిచయం చేస్తూ.

ముగ్గురు కలసి చెట్ల కిందకు వస్తుంటే శాస్త్రి గారే అన్నారు.

"పొగడ్త కాదుగాని రెడ్డిగారూ! గొప్ప ఇల్లాలండి అన్నపూర్ణయ్య గారి ధర్మపత్ని. జైళ్ళలో ఏళ్ళూ పూళ్ళూ గడుపుతున్న భర్త ఆత్మస్థైర్యం చెదిరిపోకుండా ఉత్తరాల ద్వారా సహకరిస్తున్నారామె. పరోక్షమే అయినా, ఎంత గొప్ప దేశసేవండీ! విదేశీ వస్తు బహిష్కరణలో ఆవిడా జైలు జీవితం అనుభవించారు పాపం. అందుకే జైళ్ళలో ఉన్న భర్తకి కార్డు ముక్క రాయడమనేది ఆ తల్లి ఒక వ్రతంలాగే ఆచరిస్తున్నదేమో!

స్వరాజ్యం, మహాత్ముడి పిలుపు ఇవన్నీ సరే. కాని, జైల్లో ఉన్న మనబోటి వాళ్ళకి భార్యో, తల్లో, కొడుకో, కూతురోరాసే ఉత్తరం ఎంత స్వాంతన ఇస్తుంది మరి! అదృష్టంలెండి. ఇక్కడ ఎవరికీ రానన్ని ఉత్తరాలు అన్నపూర్ణయ్యగారికి వస్తాయి. అదంతా ఆవిడ చేతి చలవే..!"

"...గాడిచర్ల వారు, సంజీవరెడ్డి గారు బావున్నారా?"

ధర్మారెడ్డిగారిని ఉద్దేశించి అన్నపూర్ణయ్యగారు అడగడంతో విషయం అక్కడితో తెగిపోయింది. మాటల్లోనే చప్టాల దగ్గరికి చేరుకున్నారు. అన్నపూర్ణయ్యగారిని చూసి అంతా నమస్కరించారు.

పత్రికాస్వేచ్ఛ మీద వేడిగా సాగుతోంది చర్చ.

"ఇక్కడి పత్రికలు ఒకవైపు రాజకీయ సమరం చేస్తున్నాయి. ఇంకోవైపు ఉనికి కోసం పోరాడుతున్నాయి. భావప్రకటనా స్వేచ్ఛ ఔన్నత్యం గురించి స్వదేశంలో సిద్ధాంతాలు వల్లించే తెల్లజాతి ఇక్కడ చేస్తున్నదేమిటి?"

విజయనగరం నుంచి వచ్చిన లా విద్యార్థి రామినాయుడు ఆవేశంగా ప్రశ్నిస్తున్నాడు.

నాయుడి ఆవేశానికి అర్థం చెప్పగలిగిన వ్యక్తి అక్కడే ఉన్నపుడు నోరు విప్పడం సమంజసం కాదనుకున్నారేమో, అంతా మౌనం వహించారు.

అన్నపూర్ణయ్యగారి కళ్ళముందు నాటిదృశ్యం కదలాడింది. పదేళ్ళనాటిది, ఇంకా చెరిగిపోనిది, బహుశా ఏనాటికీ చెదిరిపోనిది, ఆదృశ్యం, అదే తన 'కాంగ్రెస్' పత్రిక చరమాంకం...

ఆశ్రమం ముంగిట సంక్రాంతిశోభ ఇంకా మాసిపోలేదు. పర్ణశాలల్లాంటి పన్నెండు ఇళ్ళు. అక్కడ క్కడ చూర్లకు వేలాడదీసిన వరికంకుల గుత్తులను గోల చేస్తూ పొడుచుకు తింటున్నాయి పిచ్చుకలు. గుమ్మాల తోరణాలు పచ్చగా ఉన్నాయి . ఆవరణ నిండా ముగ్గులు అలాగే ఉన్నాయి.


మంచుతెర కరిగి ఎండపొడ భూమ్మీద పడుతున్నదపుడే-

పదో పన్నెండో పోలీసు ట్రక్కులు భయంకరంగా శబ్దిస్తూ అవరణలోకి దూసుకొచ్చాయి. రెండు వందల మంది రిజర్వు పోలీసులు ఆశ్రమాన్ని చుట్టుముట్టారు. ప్రార్ధనలు చేస్తున్న వాళ్ళు, రాట్నం వడుకుతున్నవారు, హిందీ పాఠాలు వింటున్నవాళ్ళు అలజడితో అరుగుల మీదా గుమ్మాల దగ్గరా నిలబడిపోయారు, బొమ్మల్లా.

ఒక ఉగ్రవాద స్థావరాన్ని ముట్టడించినంత హడావిడి చేస్తున్నాడు సైగలతో -ముస్తాఫా ఆలీ ఖాన్, రాజమండ్రి డిఎస్‌పి. ఒంగోలు ఎద్దుకు యూనిఫారం తొడిగినట్టుంది ఆకారం. ఆశ్రమవాసులందరినీ ఒకచోటకి వచ్చి నిలబడమన్నాడు, సైగలతోనే. అప్పుడు చెప్పాడు పెద్ద గొంతుతో.

"The ashramis declared as unlawful body by the Government. You are therefore all requested to disperse immedeately."

అంత తీవ్రంగాను సమాధానం ఇచ్చారు,



అన్నపూర్ణయ్యగారు.

" The ashram is our home, we live or die here. There fore we cannot disperse."

ఐదు నిమిషాలే గడువిచ్చాడు డిఎస్‌పి.

ఆరో నిమిషంలో మొదలైంది విధ్వంసం.

ఆడవాళ్ళని, పిల్లలని ఆక్షరాలా దూరంగా ఈడ్చేశారు. ఎదురొడ్డిన వారి తలలు పగులుతున్నాయి. కాళ్ళు విరుగుతున్నాయి. ఇది చూడలేని కొందరు పరుగు తీశారు. దేశ ఆత్మగౌరవానికి ప్రతీకగా భావించే చరఖాలు బూట్ల కింద విరిగి ముక్కలవుతున్నాయి. ఖద్దరు నూలు కాలుతోంది. మూడేళ్ళ నాడు గాంధీజీ నడయాడిన ఆశ్రమం పెకలించుకుపోతున్నది.

'కాంగ్రెస్'ను నలిపివేయాలన్న తన పదేళ్ళ మంటని బాహాటంగానే ప్రదర్శించాడు, ఆలీ ఖాన్. పత్రిక ఆశ్రమం గడప దాటకుండా చేయడానికి ఎన్నిసార్లు కుట్ర పన్నాడో! సాగలేదు. ఎడిటర్లని మాత్రం జైళ్ళలో కుక్కగలిగాడు. వీర బలులకి, చిచ్చులపిడుగుల గుండె చప్పుళ్ళకి, ఉరితీసిన శిరస్సులు చెప్పిన రహస్యాలకి అక్షర రూపం ఇచ్చిన ప్రెస్ ఛిద్రమైపోయింది. కొండల గుండెలలో దాగిన అల్లూరి సీతారామరాజు

ఆడవాళ్ళని, పిల్లలని ఆక్షరాలా దూరంగా ఈడ్చేశారు. ఎదురొడ్డిన వారి తలలు పగులుతున్నాయి. కాళ్ళు విరుగుతున్నాయి. ఇది చూడలేని కొందరు పరుగు తీశారు. దేశ ఆత్మగౌరవానికి ప్రతీకగా భావించే చరఖాలు బూట్ల కింద విరిగి ముక్కలవుతున్నాయి. ఖద్దరు నూలు కాలుతోంది. మూడేళ్ళ నాడు గాంధీజీ నడయాడిన ఆశ్రమం పెకలించుకుపోతున్నది.

గాథకి వెలుగునిచ్చిన ములకులు మట్టిలో గొర్లుతున్నాయి. పత్రిక ఆశయానికి ముగ్ధుడై విశ్వదాత కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు బహూకరించిన జర్మన్ ట్రెడిల్ తుపాకీ మడమల పోట్లతో తుత్తునియలవుతుంటే అన్నపూర్ణయ్యగారి కళ్ళు వర్షించకుండా ఉండలేకపోయాయి....

ఊహించినట్టే చెట్టుకింద నిశ్శబ్దంగా కూర్చున్న ఖైదీలకి అన్నపూర్ణయ్యగారు గొంతు సవరించుకోవడం వినిపించింది.

"ఈ యుగపు పీడితుల తరఫున ప్రశ్నించే బాధ్యతను స్వీకరించినది-వార్తాపత్రిక. అది సామాన్యుడికి రాజకీయ స్వేచ్ఛను వాగ్దానం చేసింది. ప్రశ్నించడం దాని సహజగుణం. ప్రశ్నించడంలోనే, ప్రతిస్పందించడంలోనే పత్రిక మనుగడ ఇమిడి ఉంది. ప్రభువర్గాలను ప్రశ్నించే పత్రికలలో ప్రజలు తమ గొంతును పోల్చుకుంటారు. ఆ గొంతుల్లో గంధకపు గనులని దట్టిస్తుంది పత్రిక. అణగారిన గుండెల వాణికి ఉగ్రతను సమకూర్చి పెడుతుంది. చైతన్యాన్ని ఒక మతంగా మలిచి భూమండలానికి బహూకరించిన ప్రవక్త పత్రిక. సామ్రాజ్యవాదానికి, నియంతృత్వానికి ఇది సరిపడదు. తన మీద బాంబు విసిరిన క్రాంతికారుడిని ప్రభుత్వం ఎంత ప్రమాదకరమైన వ్యక్తిగా వెంటాడుతుందో, రాజద్రోహిగా ద్వేషిస్తుందో, తనని ప్రశ్నించిన పత్రికా రచయితని కూడా అలాగే చూస్తుంది. కాకుంటే గాడిచర్ల హరిసర్వోత్తమరావు వంటి మహనీయుడిని సంకెళ్ళు వేసి ఊరేగించాలా? జైల్లో పడేసి తల గొరిగించాలా? గోచీ మిగిల్చి దిగంబరంగా గానుగ తిప్పించాలా? స్వేచ్ఛగురించి, స్వాతంత్ర్యం గురించి తనదేశంలో పుంఖా నుపుంఖానులుగా సిద్ధాంతాలు రచించే తెల్లజాతి ఈ వలస దేశంలో ఆ మాటని ఉచ్చరించడం కూడా ఘోర తప్పిదంగా పరిగణిస్తోంది. ఇప్పటికి నూటయాభయ్ ఏళ్ళనాడు మొదటిసారి భారతగడ్డ మీద వెలసిన బెంగాల్ గెజెట్ నుంచి నేటి దాకా పత్రికల చరిత్ర అంతా ఇంతే. సంకెళ్ళతో సంఘర్షణ. ఆంక్షల బరువుతో అక్షరాల పెనుగులాట..."

ఖైదీలంతా ఒక్కసారి చప్పట్లు చరిచారు. 'వందేమాతరం' అంటూ 'జైహింద్' అంటూ నాయుడు చేసిన నినాదంతో ఆ చిరుచీకట్లలో జైలు ఆవరణ ప్రతిధ్వనించింది.

ఒక్కసారిగా ఉద్రిక్తత. వెంటనే దూరం నుంచి విజిళ్ళు. ధన్‌ధన్ మంటూ బూట్ల చప్పుడు. డిప్యూటీ వార్డెన్, మరో డజను మంది సెంట్రీలు లాఠీలతో చెట్ల వైపు దూసుకువస్తున్నారు.

అంతే. మంత్రించినట్టు చప్పట్ల వరస మారిపోయింది. ఎవరో భజన పల్లవి అందుకున్నారు., బిగ్గరగా ...

'ఈశ్వర్ అల్లాతేరేనాం
సబ్‌కో సన్మతిదే భగవాన్.......'

** ** **

డిసెంబర్ మాసం. సాయంత్రం ఐదు గంటలకే పొద్దువాలుతోంది.

ఆర్డర్లీ ఉత్తరాలు పంచివెళ్ళాడు.

ఉత్తరం గురించిన ఉత్కంఠ మెదడులో కుంపటిలా మండుతోంది. ఇంటి నుంచి నెలకు ఒక్క జాబైనా వచ్చేది. 'బామ్మ కాశీకి వెళతానని పట్టుపడుతున్నది. ఎనభయ్ ఏళ్ళ వయసులో అమెను వద్దని వారించనూలేము. అలాగని పంపనూ లేము. తమ్ముడి కాలేజి ఫీజు ఇంకా కట్టలేకపోయాను. డబ్బు సమకూడగానే ముందు ఈపనే చేస్తాను.' అంటూ పెద్దబ్బాయి రాశాడు. అదే ఆఖరు. రెండు మాసాలయింది. ఇల్లు గుర్తుకొస్తున్నది శాస్త్రిగారికి. మనసుని అదుపు

చేయడం సాధ్యం కావడం లేదు. 'జైలు బతుకే ఇంత' అనుకున్నారు. మళ్లీ వెంటనే అనిపించింది, 'అసలు దేశమే ఒక బందిఖానా కదా' అని.

కంబళి కప్పుకుని చెట్టుకింద ఒక్కరూ కూర్చుని ఉన్నారు చిదరంబర శాస్త్రిగారు. దూరంగా ఉత్తరాలు అందుకున్న ఖైదీలు వాటి విశేషాలను గురించి చర్చించుకుంటున్నారు.

అలవాటుగా పైకి చూశారు, శాస్త్రిగారు.

అదే దృశ్యం- స్తంభానికి ఆనుకుని ఉత్తరం చదువుకుంటున్నారు.,అన్నపూర్ణయ్య గారు.

అంత సుస్తీలో కూడా క్రమం తప్పకుండా జాబు రాసే ఆ ఇల్లాలి అనురాగానికి శాస్త్రిగారు మనసులోనే జేజేలు పలికారు. ఉత్తరం చదువుకుని అక్కడ నుంచి కద్రిలి వెళ్ళే వరకు ఆయన కేసి జాలిగా, అంతకు మించి ఆరాధనా పూర్వకంగా చూస్తూనే ఉన్నారు. భార్యను చూసి రావడానికి పెరోల్ దొరికేటట్టు లేదని తెలిసినప్పటి నుంచి అన్నపూర్ణయ్యగారు డీలా పడిపోయారు. మౌనం. అంతటి ఆవేశం మీద, కలువుగోలుతనం మీద మౌనం విధించుకున్నారు. పుస్తకాలలో బందీ అయిపోయారు. సెల్‌కు పరిమితమైపోయారు.

రివ్వున వీస్తోంది చలిగాలి. మధ్యభారతపు చలిని భరించడం దుర్భరంగాఉంది. ఒంటిమీద అరకొర దుస్తులతో దగ్గరున్న గుడ్డలేవో కప్పుకుని ఒట్టినేల మీద పడుకుంటారు 'సి' క్లాసు ఖైదీలు. పగలు క్షణం తీరిక లేని బండపనితో హూనమై పోతుంది ఒళ్ళు. అలసి పడుకుంటారే గాని, ఎముకలు కొరుకుతున్న చలికి నిద్రరాదు. సెల్ మధ్యనే ఉండే ఆ ఉచ్చల తూము శీతలానికి ఎప్పటికీ ఆరదు. జాములు గడిచే కొద్దీ దుర్గంధం విజృంభిస్తుంది, డోకొచ్చేటట్టు. నడిరేయిలో ఎక్కడ విన్నా మూలుగులే. ఇంక పగటి వేళ కూర్చుంటే చాలు కునికిపాట్లు.

"శాస్త్రిగారూ!" దూరం నుంచి పిలుపు, ఆ గొంతులో కంపం. కునికిపాట్ల నుంచి చటుక్కున మేల్కొన్నారు శాస్త్రిగారు.

మనిషిని ఆనవాలు కట్టిన తరువాత లింగరాజుగారు భారంగా అడుగులు వేసుకుంటూ వస్తున్నారు. ఏదో జరిగిపోయిందనుకుంటూ కంగారుగా చప్టా దిగి ఎదురు వచ్చారు శాస్త్రిగారు.

"అన్నపూర్ణయ్యగారికి ఎలా చెప్పాలో పాలుపోవడం లేదు శాస్త్రిగారు!" డగ్గుత్తికతో అన్నారు లింగరాజు గారు.

'అంటే?' ఆత్రంగా సందేహించారు శాస్త్రిగారు.

"ఆ, ఆవిడ నిన్న ఉదయం పోయారట."

"శివ, శివ.!"

"ఇప్పుడే వార్డెన్ పిలిచి టెలిగ్రాం ఇచ్చాడు. ఆ కబురేదో మనల్నే నెమ్మదిగా చెప్పమన్నాడు."

అప్పటికే జైలులో తెలిసినట్టుంది. వారూ వీరూ అని లేకుండా అంతా చెట్ల దగ్గరికి వస్తున్నారు. చివరికి అంతా అన్నపూర్ణయ్యగారి సెల్ దగ్గరకే వెళ్ళారు.

మాసిన ఖద్దరు లుంగీ, చొక్కా, దానిపైన నల్లటి కంబళిని భుజాల నిండుగా కప్పుకుని సెల్ మధ్యనే నిలబడి ఆచీకట్లోనే ఆలోచిస్తున్నారు, అన్నపూర్ణయ్యగారు.

ఒక్కసారిగా అంతమంది రావడం చూసి ఆయనే బయటకొచ్చారు.ఆ నిశ్శబ్దమే ఆయనకేదో చెప్పిందేమో! ఆ అడుగులలో తటపటాయింపు.

అందరినీ చూసి,లింగారాజుగారిని ఉద్దేశించి అన్నారు-

"వెంకటరమణమ్మ...?!"



లింగరాజుగారు టెలిగ్రామ్ మడత విప్పుతూ ఓదార్పుగా, నిదానంగా అన్నారు, "ఆ... నిన్న ఉదయమే...." మాటనూ పూర్తి చేయలేకపోయారు.

మౌనంగా స్తంభం దగ్గరకు నడిచారు అన్నపూర్ణయ్యగారు. నిస్సత్తువుగా జారవడిపోయారు. తరువాత ఒక్క నిట్టూర్పు. ఆపై కళ్ళ వెంట బొటబొట కన్నీళ్ళు.

"జాతస్య హిధ్రువో మృత్యుర్ధువం జన్మ మృతస్యచ... విజ్ఞులు, తమకు తెలియనిది కాదు, మీరిలా కుమిలిపోతే ఆమె ఆత్మ శాంతించదు. మీ భార్యాభర్తల అనురాగం తెలియనిదికాదు. కన్నుమూస్తూ కూడా పెరిమిటికి ఓ కార్డు ముక్క రాసి, తమరిని తలుచుకుంటూనే తనువు చాలించిందా మహా ఇల్లాలు.ఈ ఎడబాటు మీకు శరాఘాతమే. కాని, గుండె రాయి చేసుకోవాలి..."

రెండు భుజాలు పట్టుకుని ఓదార్పుగా అంటున్న చిదంబరశాస్త్రిగారి కేసి సజల నేత్రాలతో ఒక్కసారి చూసి ఆ స్థితిలోను జవజీవాల జాడ లేని చిరునవ్వు నవ్వారు అన్నపూర్ణయ్యగారు.

"ప్లీజ్ డిస్పర్స్... డిస్పర్స్..."

అప్పుడే డిప్యూటీ వార్డెన్ కొంపలు అంటుకున్నట్టు అరుస్తున్నాడు కింద. కడుపు మండిపోయిన రామినాయుడు అరుస్తూంటే జైలు గదులు ప్రతిధనిస్తున్నాయి,

లింగరాజుగారు టెలిగ్రామ్ మడత విప్పుతూ ఓదార్పుగా, నిదానంగా అన్నారు, "ఆ... నిన్న ఉదయమే...." మాటనూ పూర్తి చేయలేకపోయారు.
మౌనంగా స్తంభం దగ్గరకు నడిచారు అన్న పూర్ణయ్యగారు. నిస్సత్తువుగా జారవడిపోయారు. తరువాత ఒక్క నిట్టూర్పు. ఆపై కళ్ళ వెంట బొటబొట కన్నీళ్ళు.

"బానిసలం. గుండె రాయి చేసుకోక మరేటి సేయగలం! ఎంత బానినలయితే మాత్రం చివరి చూవుకయినా నోసుకోరా?!"

ఆఖరి చూపు! ఔను, అదే... అదే, ఆఖరి చూపు...

** ** **

"చలో ఢిల్లీ"- ఆ ఒక్క నినాదంతో రాజమండ్రి గోదావరి స్టేషన్ దద్దరిల్లిపోతున్నది. దాదాపు జనం ముట్టడిలో ఉంది. గేట్ల దగ్గర సాయుధ పోలీసులు ఎవరినీ అడుగుపెట్టనీయడం లేదు. ఉదయం పదకొండు గంటలు. ఏప్రిల్ ఎండ కణకణమంటున్నది. అప్పుడే నినాదాల హోరుని, జనం రొదని మింగేస్తూ పెద్ద శబ్దంతో వచ్చి ఆగింది, మద్రాసు పోయే మెయిల్.

అప్పుడే, ఆఫీసు గదిలో ఎక్కడో దాచేసిన అన్నపూర్ణయ్యగారిని అరడజను మంది పోలీసులు నెట్టుకుంటూ తీసుకొచ్చారు. ముందు ముస్తాఫా ఆలీఖాన్. సుబ్రహ్మణ్య మైదానంలో ప్రసంగిస్తుంటే అరెస్టు చేసి తీసుకువచ్చాడు. రెండో ప్రపంచ యుద్ధంలో బ్రిటిష్ ప్రభుత్వాన్ని సమర్ధించడం కాదు, మనమూ ఒక చావు దెబ్బ కొట్టాలని ప్రబోధిస్తున్నాడాయన.

అన్నపూర్ణయ్యగారు కనిపించగానే మళ్ళీ ఉద్రిక్తత. నినాదాలు మిన్నంటాయి.

ఎక్కడికి తీసుకువెళతారు? ఏం చేయబోతున్నారు? అందిరిలో ఇదే ప్రశ్న

అసలే బోస్ అనుచరుడు. అది చాలక వామపక్ష ముద్ర. జిల్లాలో ఎన్‌కౌంటర్లు.

బోగి దగ్గరికి తీసుకువచ్చారు. అప్పుడు వినిపించిందా కేక-

"బావగారూ! బావా... ఇక్కడ, ఇక్కడ!"

మొయిన్ గేటు దగ్గర బావమరిది కృష్ణశాస్త్రి కనిపించాడు. పక్కనే పదమూడేళ్ళ రాజేశ్వరి.ఈ తోపులాటని చూసి దాదాపు ఏడుస్తున్నది. అక్క చేయిపట్టుకుని బిక్కచచ్చిపోయి దిక్కులు చూస్తున్నాడు మూడేళ్ళ ఖైరాం.

వీళ్ళిద్దరి వెనుక వెంకటరమణమ్మ. అడుగు వెనక్కు వేయబోయారు అన్నపూర్ణయ్యగారు.

"తొయ్యండి లోపలికి!" కర్కశంగా అరిచాడు ఆలీఖాన్. విసిరినంత పని చేశారు, బోగీలోకి.

ఓ జత బట్టలు కుక్కి తెచ్చిన ఖద్దరు సంచిని భర్తకు చూపిస్తూ ఏదో అంటున్నది వెంకటరమణమ్మ.ఏమీ వినిపించడం లేదు.

మండే ఎండలో ఆదరాబాదరా వచ్చిన వెంకటరమణమ్మ జుట్టు, జాకెట్టు చెమటికి తడిసిపోయాయి. ఎండకు కందిన ముఖం దు:ఖాన్ని మింగే ప్రయత్నం చేస్తూ మరింత ఎర్రబారి ఇంకా దీనంగా కనిపిస్తున్నది. ఏదో చెప్పాలని ఆరాటం. తెగించి ముందుకు అడుగు వేయబోతే గేటుకి అడ్డుగా లాఠీ.

అదిగో! కూత పెట్టింది రైలు.

కదులుతోంది... వేగం అందుకుంటున్నది.

జనఘోష జావగారిపోయింది.

'ఇక ఇంతే'అన్నట్టు గాలిలోకి చేయి మాత్రం ఊపారు అన్నపూర్ణయ్యగారు.

ముద్దబంతి పూరంగు ముతక ఖద్దరు చీర కొంగు నోటికి అడ్డంపెట్టుకుని వెంకటరమణమ్మ నిస్సహాయంగా గుడ్లనీరు కక్కుకుంటూ చూస్తూ నిలబడి పోయింది.....

** ** **

ఆర్డర్లీ ఉత్తరాలు పంచి చాలసేపయింది.

ఇక పై అంతస్తు కేసి చూడడానికి మనస్కరించలేదు చిదరంబర శాస్త్రి గారికి.

కాని, మనసు ఉండబట్టలేక అక్కడికే చూశారాయన. అన్నపూర్ణయ్యగారే కనపించారు. కాని ఉత్తరం చదువుతూ కాదు, వ్యాహ్యాళికి కిందికి దిగుతూ.శాస్త్రిగారు ఏమేవో అనుకుంటూ ఉండగానే తెలుగువారంతా కూర్చున్న ఆ చప్టా దగ్గరకు వచ్చారాయన.

(మిగతా 21వ పేజీలో)

# కన్నడభాషలోకి దిగంబర కవిత్వం



తెలుగు సాహిత్య చరిత్రలో మైలు రాయిగా నిలిచిపోయిన దిగంబర కవితోద్యమం వెలువరించిన మూడు సంపుటాల కవిత్వం మొట్టమొదటిసారిగా కన్నడ భాషలోకి అనువాదమై ఇటీవల పుస్తక రూపంలో వచ్చింది. దిగంబర కవులు రాసిన వాటిలో కొన్ని కవితల్ని ఇంగ్లీషులోకి, హిందీలోకి ఇతర భాషల్లోకి అప్పుడప్పుడు కొందరు అనువాదం చేశారు. కానీ మూడు సంపుటాల కవిత్వాన్ని పూర్తిగా అన్యభాషల్లోకి అనువాదం చేసిన వారు ఇప్పటివరకు ఎవరూ లేరు. మరోభాషలోకి మొత్తం దిగంబర కవిత్వం అనువాదం కాలేదు. ఈ పనిని తొలిసారిగా కన్నడ సాహితీ వేత్త గురుమూర్తి పెండకూరు చేపట్టి విజయవంతంగా పూర్తి చేశారు. 'సమగ్ర దిగంబర కావ్య' అనే పేరిట పుస్తకంగా తీసుకొచ్చారు. తెలుగు సాహిత్య ప్రపంచంలో ప్రకంపనాలు సృష్టించిన దిగంబర కవిత్వం మూడు దశాబ్దాల తర్వాతగానీ మరో భాషలోకి అనువాదం కాలేని స్థితి శోచనీయమనుకుందామా? ఇప్పటికైనా, ఇంత ఆలస్యంగానైనా ఈ కవిత్వం మరో భాషలోకి వెళ్ళినందుకు సంతోషిద్దామా? ఇది తెలుగు సాహిత్యకారులు, అనువాదకులు ఆలోచించాల్సిన అంశం.

స్వాతంత్ర్యానంతరపు తెలుగు సాహిత్యరంగంలో ఒక విప్లవంలా వచ్చింది దిగంబర కవిత్వం. ఒక ఉద్యమంగా ముందుకు వచ్చి పాలకులు పాటించే ద్వంద్వ ప్రమాణాలపై పోరాట అస్త్రం సంధించింది. మధ్యతరగతి, కుహనా మేధావుల యథాతథ ఆలోచనాధోరణిపై వేసిన మొదటి వేటు దిగంబర కవితోద్యమం. అనేకానేక సంచలనాలకు, ఇప్పటికీ చర్చోపచర్చలకు నెలవైన ఈ దిగంబర కవితోద్యమానికి ఆరంభకుడు నగ్నముని. ఆయనతో పాటు జ్వాలాముఖి, నిఖిలేశ్వర్, చెరబండరాజు, భైరవయ్య, మహాస్వప్నలు ఈ ఉద్యమంలో ఉన్నారు. ఈ ఆరుగురు దిగంబర కవులు 1965 నుంచి 70 వరకు ప్రచురించిన మూడు సంపుటాల కవిత్వం సాహిత్య ప్రపంచంలో సంచలనంగా మిగిలిపోయింది. ఇప్పటికీ ఈ మూడు సంపుటాల గురించి చాలా మంది పాఠకులు అడుగుతుంటారు. ఆ కవిత్వాన్ని చదవాలని తపించే వారు వేల సంఖ్యలో ఉంటారు. కానీ అందుబాటులో లేదు. దీనినిబట్టి తెలుగునాట ప్రచురణ రంగం ఏ దుస్థితిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇంతకీ దిగంబరత్వం అంటే తాత్వికంగా మానసిక నగ్నత్వం అని అర్థం.



గురుమూర్తి

ఇక ఈ కవిత్వాన్ని అనువాదం చేసిన గురుమూర్తి విషయానికి వస్తే ఆయన మంచి సాహిత్య పిపాసి. కవిత్వ ప్రేమికుడు. సామాజిక చైతన్యంతో స్పందించే నైజం ఉన్న సృజనశీలి. ఇదివరలో నగ్నముని 'కొయ్యగుర్రం' కావ్యాన్ని అనువాదం చేశారాయన. ఇప్పుడు దిగంబర కవిత్వాన్ని కన్నడ సాహిత్య ప్రపంచానికి పరిచయం చేశారు. ఈ అనువాదం ఒక పద్ధతిగా ఉంది. పుస్తకాన్ని కూడా అందంగా, కవితాత్మకంగా ముద్రించారు. కనుక ఇన్నాళ్ళకయినా దిగంబర కవిత్వం మరోభాషలోకి అనువాదం కావడం నిజంగా ఆనందించదగ్గ విషయం.

– జీవి

# ఉషస్సులు దాగిన ఉత్తరం

(17వ పేజీ తరువాయి)

శాస్త్రిగారితో సహా అంతా లేచి నమస్కరించారు. నాలుగు రోజులకే ఆయన మామూలు మనిషి కావడం అందరికీ సంతోషంగా ఉంది. ప్రతి నమస్కారం చేసి ముందుకు వెళ్లారాయన. అప్పుడు అక్కడ ఆగారు, ఏదో చెప్పడానికి అన్నట్టు. జేబులోనుంచి ఒక కార్డు ముక్క తీసి రెండు నిమిషాలు చదివారు. తరువాత పిలిచారు–

"శాస్త్రి గారూ!"

వెంటనే దగ్గరకు వచ్చిన శాస్త్రి గారి చేతిలో ఆ కార్డు పెట్టి చదవండి అని ఒక చిరునవ్వి ముందుకు వెళ్లిపోయారు.

ఒకసారి ఆశ్చర్యంగా చూసినా ఎంత ముఖ్యమైనదో అనుకుంటూ మొదటి వాక్యం చదివారు శాస్త్రిగారు.–

ఎవరు రాసినదో వెంటనే అర్థమైంది. చదవడానికి కాస్త తటపటాయించినా స్వయంగా ఆయనే ఇచ్చారు కనుక సంకోచం విడిచారు శాస్త్రిగారు.

శాస్త్రిగారు చదివారు. రామినాయుడు చదివాడు.

ఇంకెవరో, ఆపై వేరెవరో...

తరువాత లింగరాజుగారు....

అప్పుడు అక్కడ మాట అవనతమైంది, ఆ లేఖ ఔన్నత్యాన్ని వ్యాఖ్యానించే శక్తి తనకు లేదన్నట్టు.

** ** **

ఇప్పుడు లింగరాజుగారి లాగే నేను కూడా కంఠస్థం చేసినట్టే అప్పగించగలను, అంతగా గుర్తుండి పోయిందా ఉత్తరం–

"కుశలమా! ఖైదీలకు ఇలాంటి సంబోధన అసందర్భమే. కాని అదో ముచ్చట. మా కృష్ణశాస్త్రి ఇంట నేను, చిరంజీవి జైరామ్ క్షేమం. చిలసౌ రాజేశ్వరిని నా తమ్ముడు, మీ బావమరిది చి.సూర్యనారాయణ శాస్త్రి కాపురానికి తీసుకువెళ్ళాడు. నా ఆరోగ్యం కుదుటపడింది. మాకు ఏలోటు లేదు. రాదు. నేనున్నది కొల్లూరి వారిల్లే. అంటే మా పుట్టిల్లు. ఇంటి బెంగతో మీరే కృశించిపోతున్నారేమోనని మా ఆదుర్దా. ఎంత డిటెన్యూ అయినా ఏదో నాడు మిమ్మల్ని కోర్టులో విచారించక తప్పదు. (అయినా మీ అంత భోజన ప్రియులని ఏ ప్రభుత్వం మాత్రం ఎన్నాళ్ళు భరించగలదు చెప్పండి!) మీరు క్షేమంగా ఇల్లు చేరే రోజు కోసం యావన్మందిమీ ఎదురు చూస్తున్నామని మరిచిపోవద్దు.

ప్రియమైన శ్రీవారూ! ఇన్నేళ్ళ వైవాహిక జీవితంలో మిమ్మల్ని మన్నించమని అడిగే అవసరం రాలేదు. ఇప్పుడు అగడక తప్పడం లేదు. మీతో కలసి ఏడడుగులే కాదు. మహాత్ముడి పిలుపుతో ఉద్యమంలో కూడా కలిసే నడిచాను. జైలూ చూశాను. అబ్బ ఆ కన్ననూరు జైల్లో ఆ ఆరు మాసాలు ఎలా గడపానో ఆ భగవంతుడికి తెలియాలి. ఎడబాటు ఎంత ఏడిపిస్తుందో నాకూ తెలుసు. అందుకే తరుచు ఉత్తరాలు రాయాలన్న మీ చిన్న కోరికను అర్థం చేసుకోగలను. కాని, అదే సాధ్యమయ్యేటట్టు లేదు. రాజేశ్వరి పెళ్ళికి చేసిన అప్పు అంకుశంలా ఉన్నది. రెండు కుటుంబాల పోషణతో, మన పిల్ల పెళ్ళి పేరంటంతో కృష్ణుడు బాగా నలిగిపోయాడు. ఇలాంటి స్థితిలో తమ్ముడిని కార్డు ముక్కకి ఓ అర్థణా అడగడం కూడా సాహసమనిపిస్తున్నది. ఆ జైలులో లేఖలు జాగ్రత్త చేస్తున్నారో లేదో తెలియదు గాని, ఈ ఉత్తరాన్ని భద్రంగా దాచుకోవలసింది. ఇంటి నుంచి ఉత్తరం రావాలని ఏ రోజు మీరు ఆశిస్తారో ఆ తేదీని ఈ లేఖపై ఊహించుకోగలరు. ఎప్పటికప్పుడు మీ మనసు వేసుకునే సరికొత్త తేదీ కోసం ఆ చోటును ఖాళీగా వదిలినది అందుకే. కార్డు ముక్కలు పాతపడతాయి గాని, అందులోని సంగతులు కాదు కదా! ఎలాగంటారా? తూరుపు ఒక్కటే, ఉషస్సులు ఎన్నో! అయినా ప్రతి ఉషస్సు కొత్తదే!

మన్నించమని కోరుతూ ఇక సెలవా మరి! "

(మద్దూరి అన్నపూర్ణయ్య గారి వర్ధంతి (అక్టోబర్ 11న) నివాళిగా)